
# ప్రేమసమాధి

## రంగధామ్



రైలు హైదరాబాదుకు దూరంగా చీకట్లోకి ప్రయాణం చేస్తూంటే, మనస్సుకూడా గతంలోకి పరిగెత్తసాగింది. చిన్ననాటి సంఘటనలు అనేకం జ్ఞాపకం రా నారంభించాయి. అయిదారేళ్ల నుంచీ హైదరాబాదులో బోరింగ్ వర్కు కంట్రాక్టు చేస్తూ, ఊపిరిసలపనంతపనిలో గడిపిన కాలంలో గతం జ్ఞాపకానికివచ్చి, ఏనాడూ అల్లరి పెట్టలేదు. ఇప్పుడీ ఫస్టుక్లాసు కంపార్టుమెంటులో కదులుతున్న రైలులో, నడుం, వాలుద్దామనుకునే సరికి తెరలు తెరలుగా గత జీవితదృశ్యాలు మనోనేత్రంముందు కదలాడ సాగాయి.

సుమారు ఆరుసంవత్సరాలక్రితం అమ్మ మరణశయ్యమీద అన్నమాటలు గుర్తుకొచ్చాయి. "ఒరేయ్! మీ మామయ్య ఒక్కడే ఇక నీకు బంధువు. నేను, తన కూతుర్ని, తన పరిస్థితులు



మారిపోబట్టి, నీకు చేసికోనన్నానని, నామీద కోప వచ్చి, నాతో మాట్లాడడం మానేశాడు. ఇప్పుడు వీలూరుదగ్గ రెక్కడో ఒక చిన్న అనాధ శరణాల యంలో గుమస్తాగా పని చేస్తున్నాడట. ఎప్పుడైనా వీలైతే వెళ్ళిచూడు. నన్ను వాడు సరిగ్గా అర్థం చేసుకోలేదు. నీ వివాహ బాధ్యత నీమీదేవుంది. పిల్ల నీకు నచ్చాలి అన్నాను. అంతకుతప్ప నేనేమీ అన లేదు. దానికే వాడికి కోపంవచ్చింది. మారు మాట్లాడకుండా లేచి వెళ్ళిపోయాడు. అప్పటినుంచీ మనింటికి రావడం మానేశాడు. నాకు తోడబుట్టినవాడు వాడొక్కడే! వాడికి కూడా దూరమైపోయాను. నీ పెళ్లి జరిపించలేకపోయాను. అది నా దురదృష్టం!" అని అమ్మ చాలా విచారించింది. చిన్నవాడే, తండ్రిని కోల్పోయిన నన్ను అమ్మ, నాకోసం అష్టకష్టాలూ

ంపడి, ఇంజినీరింగ్ చదివించింది. [illegible] జూనియర్ ఇంజినీరుగా చేరి మూడు నెలలైనాకాకముందే రిజైనిచ్చేసి, కాంట్రాక్టులు చేసి, డబ్బు సంపాదిస్తాననడం ఆమెకెంతో ఆశాభంగం కలిగించింది ఆఫీసర్ల హోదా ననుభవిస్తున్న నన్ను చూసి, సంతోషిద్దామని ఆమె కనిన కలలన్నీ నాశనం చేశానంది. ఉద్యోగంలోవుండే బానిసత్వం భరించలేననీ, అంతకు పదిరెట్లు డబ్బు సంపాదించగలననీ చెప్పి కూడా ఆమెను ఓదార్చలేకపోయాను. కొన్ని విషయాలలో, సంతానం, తలితండ్రులకు బాధ కలిగించక తప్పదనుకొంటాను!

మామయ్య విజయనగరంలో ఉండేవాడు. మొదట్లో చాలా ఆస్తిపరుడు. ఆయనది చాలా పట్టుదల స్వభావం. అమ్మను, నాన్నగారు చనిపోయాక తనవద్దకువచ్చిఉండమన్నాడట. ఆమె అందు కష్టపడుతూ [illegible] నాన్నగారు మిగిల్చిపోయిన ఇంట్లోనే ఉంటూ, నన్ను పెంచి చదివించింది. తనమాట పాటించలేదని మామయ్య, మామీద శ్రద్ధ చూపించక దల్చుకోలేదు. ఏ అయిదారేళ్లకో ఒకసారి వాళ్ళింటికి వెళ్లి, కొద్దిరోజులుండి వచ్చేసేవాళ్లం.

అలా రెండుమూడుసార్లు వెళ్లినప్పటి సంగతులు నాకు జ్ఞాపకమొచ్చాయి. మామయ్య చాలా సరదా మనిషి. ఆస్తంతా, సరదాలకోసమే తగలేశాడు. ఇంటినిండా రక రకాల బొమ్మలూ, ఆటవస్తువులూ ఉండేవి. ముఖ్యంగా ఒక గదిలో పెద్ద టేబిలుమీద ఒక్క బొమ్మల రైలుఉండేది. అంటే మామూలుగా రైలుపట్టాలూ, స్టేషన్లూ, సిగ్నల్సూ, బ్రిడ్జీలూ, కొండలూ, లోయలతో సహా ఒక చిన్న రైలు

—51 వ పేజీ చూడండి

# ప్రేమ సమాజం

9 వ పేజీ తరువాయి

మార్గం ఉండేది—ఆ టేబిలుమీద! ఒక చిన్నఇంజనూ, ఒక పది చిన్న పాసింజరుపెట్టెలూ ఉండేవి. ఆ ఇంజను, మామూలుగా పెద్ద రైలింజనులాగే చిన్న బాయిలరూ, స్టీము ఇంజనూ కలిగి, ఒక చిన్న బర్నరు వెలిగించగానే నీరు మరిగి ఆవిరి ఉత్పత్తి అయి స్పీడుగా పరిగెత్తేది. ఆ ఇంజనుకి తగిలించిన పెట్టెలతోసహా, అది పరిగెడుతూంటే, ఆ కొండల లోంచి, గుహలలోంచి వెళ్తూంటే, సిగ్నల్సు వాలడం పైకి లేవడం, గార్డు విజిల్ వెయ్యటంలాంటివి చూస్తూంటే బలే తమాషాగా ఉండేది. ఒక పావు గంటసేపు తిరిగి, రైలు ఆగిపోయేది. తరువాత ఆ పెట్టెల్ని శుభ్రంగా ఆయిల్‌రాసి, ఎంతో జాగ్రత్తగావుంచేవాడు మామయ్య. ఇంకా, బేటరీలమీద నడిచే బొమ్మలఫాన్లూ, అనేక రకాలయిన టాయ్ మోటరుకార్లూ ఉండేవి. మామయ్యను తల్చుకోగానే ముఖ్యంగా ఆ రైలు జ్ఞాపకమొచ్చేది. ఎప్పుడూ నీటుగా, ఇస్త్రీ మడత నలగని బట్టలు వేసుకుని ఉండేవాడు. మంచి బట్టలు లేకపోతే వీధుల్లోకి రావడం మానేసేవాడుగాని, మామూలుగా సర్దుకు తిరిగేవాడుకాదు.

మామయ్యమాట లెప్పుడూ శృంగార భావనతో నిండివుండేవి. ఎప్పుడూ తనకు సుపరిచితులైన భోగంస్త్రీల గురించే మాట్లాడేవాడు. పదహారేళ్ళప్పు డొకసారి విజయనగరం వెళ్ళేను, అమ్మతో. అమ్మా, మామయ్యా మామూలుగా పలకరించుకోవడం అయ్యాక, అమ్మ లోపలికెళ్ళిపోయింది. మామయ్య నా ప్రక్కన సోఫాలో కూర్చున్నాడు. బహుశా పెద్ద వాళ్ళందరిలాగే, ఏం చదువుతున్నావు? ఫస్టుగ్రూపు తీసుకున్నావా? మార్కులు బాగా వస్తాయా? మొదలైన ప్రశ్నలడుగుతా డనుకున్నాను.

"నువ్వు పంకజాక్షి నెరుగుదువా?" అని అడిగాడు.

నాకు తెలియదన్నాను, కొద్దిగా తెల్లబోతూ.

"పోనీ ప్రియంవదని?"

"ఊహూ!"

"కళావతిని"

"ఊహూ!"

"చంద్రముఖిని, విలాసవతిని, రమాదేవిని, ఎవ్వరినీ ఎరుగవా?" అన్నాడు మామయ్య, చాలా అసంతృప్తిని కనబరుస్తూ. నాకు గాభరా వేసింది. వీళ్ళంతా ఎవరు? వీళ్ళెవరూ నాకు తెలియదని చెప్పాక, మామయ్యే అన్నాడు, "అయితే మీ వూళ్ళో ఉన్న ఒక్క భోగందాన్నీ నీకు తెలియదా?"

షాక్ తిన్నట్లయింది. భోగంవాళ్ళగురించా మామయ్య అడుగుతోంది? ఇంకా అప్పుడు, భోగంవాళ్ళన్నా, పోలీసులన్నా భయపడే వయస్సు దాటలేదు! అందువల్ల, మామయ్య అలా అడగడం కొంచెం భయం కల్గించింది. కాని, మామయ్య మాటలే అలాగుంటాయని తరువాత తెలుసుకున్నాను. ఏ యే ఊళ్ళలో ఏ యే భోగంవాళ్ళున్నారో, వాళ్ళపేర్లూ, అడ్రసులూ అన్నీ చెప్పేశాడు. నాకు వంటిమీదకి పదహారేళ్ళొచ్చినా, మా ఊళ్ళో ఒక్కతె గురించీ తెలి


## మీ అందానికి మంచిదారి



మీ జీవిత విజయాలకు అందం అవసరం. ఎండవేడికి యింకా యితరకారణాలవల్ల ముఖం క్రమేపి నల్లబడి, ముదిరూపువస్తుంది. గ్లోరియా అనే ద్రవముయొక్క అద్భుత సౌందర్య పోషకశక్తి మీ ముఖంలోని అసహ్యమయిన ముదిరూపును పోగొట్టి ఆకర్షణీయమయిన లేతదనాన్ని తెస్తుంది. మీ అందం దినాదినాభివృద్ధి అవడానికి నెలకు అధమం కొన్నిసార్లు అయినా గ్లోరియా అనే సౌందర్యపోషక ద్రవాన్ని వాడండి. ముఖంమీద మొటిమలను వాటి మచ్చలను, ముడతలను, నమ్మకంగా పోగొట్టి ముఖాన్ని తెలుపుచేసి, కాంతిని, అందాన్ని తెచ్చును. మొదటి పూతకే మీకు ఆశ్చర్యాన్ని కలిగించే అందాన్నియిస్తుంది. ఒకసారి వాడి చూస్తే మీరెప్పుడూ విడువరు. అన్నిషాపులలో దొరకును

జనితా ప్రొడక్ట్సు - ఏలూరు. (ఆంధ్ర)

రుధి షాపెప



## అందమైన షాంపూ... రామణీయమైన కురులు — ఈ రెండూ మీకు పామొలివ్‌లో లభించును!




పామొలీవ్ షాంపూ మేలురకము కొబ్బరి నూనె చేర్చబడిన ప్రఖ్యాతిగాంచిన మిశ్రమము. అందుచేత దానిలో సమృద్ధియగు నురుగు ఆరోగ్యకరముగు కేశములను పెంపొందించు శక్తిగలది. పామొలీవ్ చుండ్రును పోగొట్టి కేశములను శుభ్రపరచును. అది మీకు ఆహ్లాదకరమును చేకూర్చి, ఆరోగ్యకరముగు కేశములు పెరుగుటకు తోడ్పడును. ఆధునిక భారత స్త్రీలు తమ శిరోజములు మనోహరముగా నిగనిగలాడుచు పట్టువలె మృదువుగా నుండుటచే పామొలీవ్‌కు ప్రాముఖ్యత నిత్తురు.

**పామొలీవ్ యొక్క సమృద్ధియగు నురుగు పొడుగాటి కేశములకు అందము చేకూర్చును**

# ప్రేమసమాజం

యకపోవడం చాలా విచారకరమన్నాడు.

"మీ అమ్మ నిన్ను వట్టి పిరికివాడి(క్రింద పెంచిందిరా. పోన్లే, ఇవాళ సాయంకాలం అలా 'టెంపుల్ స్ట్రీటు'వేపు వెళ్దాం" అన్నాడు.

నేను రానని చెప్పాను. మరేమీ ఫరవాలేదనీ, అమ్మకి తెలియనివ్వననీ అన్నాడు. వట్టినే వాళ్లతో సరదాగా మాట్లాడవచ్చునని కాస్సేపు మనదగ్గర కూర్చొని పాడ్తారనీ అన్నాడు. నిజంగా తీసుకెళ్తాడేమోనని చాలా భయపడ్డాను. సాయంకాలం మామయ్యని తప్పించుకు తిరిగాను. ఆ ఊరు వదిలి ఎంతత్వరగా వచ్చేద్దామా అనిపించింది. మామయ్య ఆస్తి చాలావరకూ భోగంవాళ్ల(క్రిందే ఖర్చయింది. వాళ్లచర్యలూ, వాళ్లమాటలూ, వాళ్లకోసం తను కొన్న చీరలూ, బహుమతులూ ఇవే ఆయన సంభాషణలో దొర్లేవి. అదంతా వేళాకోళమో, నిజమో తెలియక భయం వేసేది నాకు. అదేదో చాలా చెడ్డపని అనే విశ్వాసంతో పెరిగాను నేను.

"టైమెంతయింది?" అని ఎదురుగావున్న బెర్తుమీద పడుకొన్నాయన అడిగాడు. "మూడు గంట లయింది" అన్నాను. నే నెక్కడ దిగుతానో కనుక్కున్నాడు. ఏలూరులో దిగుతానని చెప్పాను.


ఈ (ప్రయాణంలో మొట్టమొదట మామయ్యని చూడాలని నిశ్చయించుకొన్నాను. తరువాత వాల్తేరులో కొంతమంది స్నేహితుల్ని కలుసుకొని, మా స్నేహితుడి పెళ్ళినాటికి కలకత్తా చేరుకోవాలి. చటర్జీ తన పెళ్ళికి నన్ను తప్పక రమ్మని బలవంతపెట్టకపోతే అసలు బయల్దేరేవాణ్ణికాను.

అమ్మ చనిపోయిన దగ్గర్నుంచీ, ఒక్కణ్ణే జూబిలీహిల్స్లో ఒక బంగళాలో, నాయర్ని పెట్టుకుని, యాం(త్రికమైన జీవితం గడుపుతున్నాను. "ముప్ఫై ఏళ్లు వచ్చాయి. ఇంకా ఎప్పుడు పెళ్లి చేసుకుంటావ్?" అని స్నేహితు లడిగితే, నాకు నవ్వొచ్చేది. పెళ్లి చేసుకోకపోతే జీవితంలో ఏదో ఆనందాన్ని కోల్పోతున్నానని వాళ్ల అభి(ప్రాయం. జీవితమంటే ఏమిటి? రా(త్రిపూట కారులో ఇంటికి వస్తూంటే, దూరంగా కన్పించే లైట్లూ, ఇళ్లూ, హోటళ్లూ, సినిమాలూ, వీటిలో కాలం గడపటానికి సంపాదించే డబ్బూ, దానికోసం తాప(త్రయం—ఇవేగా? పెళ్లి చేసుకుంటే మరికొన్ని సమస్యలు! పిల్లలతో అవస్థలు. వాళ్ల బాధ్యతలు. ఈ పరిస్థితులన్నీ కలిపేకద్దూ వీళ్లు జీవితం అంటున్నారు! ఇందులో నాకేమీ ఆనందం కన్పించలేదు.

వేరేరకమైన జీవితం ఉంటుందని నాకు అనిపించలేదు. డబ్బు సంపాదించందే సుఖంగా (బతకలేం. అదుంటే, సుఖం, ఆనందం, వాటంతట అవే వస్తాయని నా విశ్వాసం.

కానీ, ఎప్పుడూ ఏదో వెల్తి మనసుకు తోస్తూండేది. అదేమిటో నాకు బోధపడేదికాదు!

ఏలూరుస్టేషనులో దిగాను. అక్కడ కనుక్కుంటే తెలిసింది, రెండుమైళ్లదూరంలో ఒక అనాథా(శమముందనీ, దానిపేరు "(ప్రేమసమాజం" అనీ. అందులోనే మామయ్య పని చేస్తున్నాడని



జేరాడ్ రేడియో

* ఖరీదైన క్రొత్త * తక్కువ ధర
5 వాల్వులు ఆల్ వేవ్ 3 బాండ్స్ సెట్లు (ప్రవేశపెట్టబడినవి.
* పెద్ద సెట్ల వలె పని చేయగలవు.
మోడల్ U14/
ధర రూ. 185/- మాత్రం
(ఎక్సైజ్ డ్యూటీ రు. 15)
స్థానిక పన్నులు అధనం
38, మింట్ వీధి, మద్రాసు-3.



బాధగా అసహ్యంగా వుండే గజ్జినుంచి త్వరగా బయటపడండి.

గజ్జి అంటువ్యాధి. అది మీ కుటుంబంలోని యితరులకు వ్యాపించకుండా వుండేందుకు ముందుగానే, మీరు అమృతాంజన్ లిమిటెడ్ వారి డెర్మల్ ఆయింటుమెంటును వాడి త్వరగా, పూర్తిగా ఉపశమనం పొందండి. మళ్లీ ఆ అంటువ్యాధి తల యెత్తకుండా వుండాలంటే, మీరు తగిన జాగ్రత్త తీసుకోవడం అవసరం.
అమృతాంజన్ డెర్మల్ అయింటుమెంటు డబ్బా ఒకటి ఎప్పుడూ యింట్లో ఉంచుకోండి. అది తామరకూ, పాసినకాళ్లకూ కూడా పనికివస్తుంది.




అమృతాంజన్ లిమిటెడ్ వారి
డెర్మల్ ఆయింట్మెంట్
అమృతాంజన్ లిమిటెడ్ 14/15, లజ్ చర్చి రోడ్డు, మద్రాసు-4
బొంబాయి-1, కలకత్తా-1, న్యూ ఢిల్లీ-1.
JWT AM/D/1740

# ప్రేమ సమాజం

?లిసింది. అత్తయ్య చాలాకాలం క్రితమే చని
?ోయింది. మామయ్యకి రుక్మిణి ఒక్కతేకూతురు.
?స్తంతా పోగొట్టుకొని, నిలవనీడలేక, కూతురుతో
?హా ఈ ఆశ్రమం చేరుకున్నాడని తెలిసింది.
?క్మిణికింకా పెళ్ళయివుండదు. నా మనస్సులో,
?ాళ్ళిద్దర్నీ హైద్రాబాద్ తీసుకెళ్ళి, ఏదో నాకు
?లైనంతసహాయం చేద్దామనిపించింది. జట్కా
?ాట్లాడుకొని బయల్దేరాను.

ఊరికి చివరగా, ఒక పెద్ద తోటా, భవనం
?న్పిస్తున్నాయి. గేటుదాటి, విశాలమైన ఆవరణ
?ాటి, భవనంవద్ద ఆగింది జట్కా. ఎదురుగా
?రుగుమీద కుర్చీ వేసుకుని మామయ్య కూచు
?్నాడు. మామయ్యకు అరవైఏళ్ళుంటాయి. కాయ
?రీరంకాబట్టి దృఢంగా వున్నాడు. జుట్టు నెరిసింది.
?నీనూ, లుంగీతో వున్నాడు. ముఖం కొద్దిగా వడి
?ంది. నల్లగా, సన్నగా, పొట్టిగా వుండేమనిషి.
?ంత ఆస్థీ, దర్జా జీవితం పోగొట్టుకొని, పాతికో,
?ుప్పైయ్యో వచ్చే గుమస్తా పని చేస్తున్న
?ామయ్య చాలా విచారంగా, దీనంగా వుంటా
?నుకున్నాను. మామయ్య ఎర్రలుంగీ కట్టుకున్నాడు.
?ాగానేఉందనిపించింది.ఆ రక్తారుణిమను వాళ్ళెందుకు
?ోరుకున్నారో నాకు బోధపడలేదు.

నన్ను చూడగానే మామయ్య చాలా ఆనందిం
?ాడు. మామయ్య మొహంలో తృప్తి, ఆనందం
?ొణికిసలాడుతున్నాయి. నేను ఆశించిన విచారం
?ాని, దైన్యంగాని లేవు. ఆస్తంతా పోయినందుకూ,
?ష్టాలపాలయినందుకూ తనని ఓదార్చవలసివస్తుం
?ేమోనని భయపడ్డ నాకు, మామయ్య తన గతం
?ొుక్క ప్రసక్తే తేకపోవడం కొంత బరువుతీరి
?ట్లయింది. ఇన్నాళ్ళూ నే నెక్కడుంటున్నదీ, ఏమీ
?ేస్తున్నదీ అడిగాడు. నా హైదరాబాదు జీవితం
?రించి చెప్పాను.

?మే మిద్దరం మాట్లాడుతూంటే ఇద్దరు
?ుర్రాళ్ళువచ్చి, మా కెదురుగా నిలబడ్డారు. వాళ్ళ
?యస్సులు సుమారు పదమూడు పధ్నాలుగేళ్ళుం
?ాయి. దూరంగావున్న గుడిసెలలో, ఏవరికో
?ంట్లో బాగులేదని చెప్పారు. మామయ్య వాళ్ళతో
?లిసి వెళ్ళాడు. నాతో, వెంటనే వస్తానని చెప్పాడు.

నేను ఒంటరిగా కూర్చొని, ఆ భవనాన్ని, ఆ
?ాతావరణాన్ని పరిశీలించ సాగాను. సాయంకాలం,
?ండ మెల్లిగా తగ్గుతోంది. ఆ భవనంలో నాలుగు
?ిశాలమైన గదులున్నాయి. అందులో రెండు గదు
?లో, అయిదారేళ్ళ వయసునుండీ పదహారేళ్ళ వయస్సు
?రకూవున్న పిల్లలున్నారు. బట్టలుతుక్కోవడం,
?ుట్టుకోవడం, చదువుకోవడం మొదలైన రకరకాల
?నులు చేసుకుంటున్నారు. భవనానికి వెనకభాగంలో
?ొళాయీ, బాతురూములూ ఉన్నాయి. ఒక పెద్ద
?దినిండా, కూరగాయలూ, పప్పులూ, బియ్యం
?ొదలైన సామానులున్నాయి. అది స్టోరురూమయి
?ుంటుంది. మరొకగది వంటగది అనుకుంటాను.
?ుట్టూ ప్రకృతి చాలాప్రశాంతంగావుంది. కొద్ది
?ూరంలో ఒక పేద్ద అరటితోటవుంది. దూరంగా
కొన్ని గుడిసెలు కన్పిస్తున్నాయి. తక్కినదంతా
బయలే.


ఇంటిల్లిపాదికీ ఆనందం చేకూర్చే
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
తప్పక చదవండి !



చింతలూ చీకాకులతో
జీర్ణశక్తి
దెబ్బతింటుంది!




మన దేహంలో, ఉదరకోశంనుంచి మెదడుకుపోయే నరాలు కొన్ని ఉంటాయి. చింతలతో, ఉద్రేకంతో బుర్ర వేడెక్కినప్పుడల్లా ఈ నరాలు, జీర్ణకోశం పనిచేయకుండా బిగబట్టి, రక్తనాళాలలో ఎడ్రినాలిన్ వంటి రసాయనిక ద్రవ్యాలను గుమ్మరిస్తాయి. ఎప్పుడూ పనిచేస్తూవుండే వాళ్ళకి ఇది ఉపకరించినా, కాయకష్టం తక్కువైనవారికి మాత్రం ఇందువల్ల జీర్ణశక్తి ధ్వంసం అవుతుంది. వ్యాపారస్థులలో నూటికి అరవైమంది అజీర్తితోబాధపడడానికి ఇదే కారణం. ఏమైనా తినగానే నొప్పి వస్తుంది.






హ్యూలెట్స్ మిక్స్చర్ తీసుకుంటే నొప్పి వెంటనే తగ్గుతుంది. బాగా గుణం ఇస్తుంది. ఉదరకోశం లోపలివైపున ఇది కవచంలా కమ్ముకుంటుంది. కడుపులో మంట కలిగించే రసాయనిక ద్రవ్యాల తీవ్రతను అణచివేస్తుంది. ఆహారం చక్కగా కరిగి అరిగిపోవడానికి తోడ్పడుతుంది. 80 సంవత్సరాలుగా వైద్యులు దీనిని సిఫార్సు చేస్తున్నారు. పిల్లల అజీర్తికికూడా హ్యూలెట్స్ మిక్స్చర్ దివ్యంగా పనిచేస్తుంది.
అజీర్ణ విరేచనాలకు పల్లమందు కలిసిన హ్యూలెట్స్ మిక్స్చర్ వాడండి.

"హ్యూలెట్స్ మిక్స్చర్
పుచ్చుకోవడం మొదలుపెట్టినప్పటినుంచి నేను
శుభ్రంగా భోజనం చేయగలుగుతున్నాను"



ఏ. జె. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్,
88/ఏ, నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు - 3

# ప్రేమసమాజం

ఈ సంస్థకి చెందినదే మరొక పెద్ద మామిడి తోటా, కొన్ని పూలమొక్కలూ, కూరగాయల మొక్కలూ గల తోటా, వెనకవైపున ఉన్నాయని కుర్రాళ్ళు చెప్పారు. ఆ తోటలూ, ఆ భవనం, ఆ సంస్థకు ఉదారంగా అర్పించిన మహనీయుల్ని చాలా అభినందించాను, మనస్సులో. కాని, మామయ్య ఇక్కడ కాలం ఎలా గడపగలుగుతున్నాడో నాకు బోధపడలేదు. రైలుబండీ, బొమ్మలూ దర్జాగా బట్టలు వేసుకొని, కష్టమన్నమాట ఎరుగకుండా గడిపిన అతని శృంగార జీవితం, ఇవి నాకు గుర్తొచ్చాయి. అవన్నీపోయి, ఈ అనాథాశ్రమంలో ఈ పసికందుల మంచి చెడ్డల్ని చూస్తూ, వాళ్ళకు చాకిరి చెయ్యడం, ఈ జీవితం—మామయ్య కెంత బాధ కలిగిస్తోందో!

నేను అలా ఆలోచిస్తూంటే, మామయ్యా, ఇద్దరు కుర్రాళ్ళూ వచ్చారు. మామయ్య వాళ్ళతో, "ఒరేయ్! శివానందా, నువ్వు డాక్టరువద్దకువెళ్ళి మందులు పట్టుకురా! అభేదానందా, నువ్వు ఊళ్ళోకెళ్ళి పళ్ళూ, హార్లిక్సూ పట్రా. తొందరగా రండి!" అని వాళ్ళని పంపేశాడు. పిల్లలందరి పేర్లలోనూ 'ఆనందం' ఉంది.


నావైపు తిరిగి, "ఆ గుడిసెలలోవుండే ఒక మనిషికి కొద్దిగా, సీరియస్‌గావుంది" అన్నాడు. నేను "అలాగా!" అన్నాను. అని, మౌనంగా ఊరుకున్నాను. బైట వెలుగు బాగా తగ్గింది.

తరువాత మామయ్య, ప్రేమ సమాజం గురించి మాట్లాడటం మొదలెట్టాడు. మొత్తం ఏభయి మంది అనాథబాలురూ, ఇరవైమంది నిస్సహాయులూ, రోగులూ అయిన వృద్ధులు ఉన్నారట. ఈ అనాథ బాలురు, ఆ వృద్ధులకు సేవ చేస్తూంటారు. దూరంగావున్న గుడిసెలలో ఆ వృద్ధులుంటారట. ఈ భవనంచుట్టూ ముప్పై ఎకరాలస్థలం, ఉదారులైన ఒక జమీందారుగా రిచ్చారట. ఆ స్థలంలో రక రకాల తోటలు వేశారు. మామయ్యా, నేనూ తోటలు చూడటానికి బయల్దేరాం. ముందు అరటితోట చూశాం. అయిదువేల చెట్లదాకా ఉంటాయి. దానిమీద వచ్చే ఆదాయమంతా సమాజానిది. ఆ తోట తను వచ్చిన తరువాతే వేయించానని చెప్పాడు మామయ్య. తను వచ్చేసరికి ఈ తోట లేమీ లేవనీ, ఎవరూ శ్రద్ధ తీసుకోక, ఈ స్థలమంతా బీడులా ఉండేదనీ చెప్పాడు. తను, నూతులు తవ్వించి, మొక్కలు నాటించి, జాగ్రత్తగా పెంచాడట. మామయ్యలో ఇంత కృషి ఉంటుందని నే నెన్నడూ ఊహించలేదు!

అరటితోటదాటాక, పూల మొక్కలతోట వద్దకు వెళ్ళగానే, అక్కడ ఒక పాతికేళ్ళయువతి పార చేత్తో పట్టుకుని, నలుగురు కుర్రాళ్ళతో కలిసి నీరు పారేందుకు మట్టికాలువ తవ్వుతున్న దృశ్యం కన్పించింది. మమ్మల్నిచూసి, పక్కకు తప్పుకొని నిల్చుంది. సన్నగా, చామనచాయగావున్న ఆ యువతే రుక్మిణి అని గుర్తుకొచ్చింది. మొహం మీద జుట్టు చిందరవందరగా పడివుంది. తెల్లని చీరా, రవికా వేసుకుంది. రుక్మిణి కళ్ళు పెద్దవి. వంటిమీదేమీ ఆభరణాలులేవు.








వుడ్‌వార్డ్స
'గ్రైప్ వాటర్'
తెలివైన తల్లులు
50 ఏళ్ళనుంచి వాడుచున్నారు

అధికారయుత ఏజెంటు : కోమర్ మేన్యుఫేక్చరింగ్ కెమిస్ట్స్ లిమిటెడ్ బొంబాయి; ఎమ్.జి. సహాని అండ్ కో., (కలకత్తా) ప్రైవేట్ లిమిటెడ్ కలకత్తా; టి.టి. క్రిష్ణమాచారి అండ్ కో., మద్రాస్; ఎమ్. జి. సహాని అండ్ కో; (ఢిల్లీ) ప్రైవేట్ లిమిటెడ్, ఢిల్లీ.

Aiyars OP. 148 TEL

# ప్రేమ సమాజం

"బావొచ్చాడమ్మా! ఇంక టైము కూడా అయిపోయింది. వెళ్ళి, వంట ప్రయత్నం చెయ్యి!" అన్నాడు మామయ్య. రుక్మిణి తల ఊపుతూ, నావైపు ఒకసారి చూసింది. ఆ చూపులో ఒక కాంతీ, పలకరింపూ వుండి, నాకు చాలా ధైర్యం ఇచ్చింది.

"జ్ఞాపకమున్నానా రుక్మిణీ?" అన్నాను.

"లేకేంబావా! మేము నీకు జ్ఞాపకమున్నందుకు సంతోషం" అంది. నా హృదయంలో ఏదో కదలిక గలిగింది. అతి సింపిల్‌గానూ, అమాయకంగానూ కన్పిస్తున్న రుక్మిణిరూపం నన్ను చాలా ఆకర్షించింది. ఆమె భవనంవైపు వెళ్ళిపోయింది. మేము తోటలన్నీ తిరిగాం......మామయ్య సమాజం విషయాలు చెప్తున్నాడు. నా మనసులో రుక్మిణి రూపమే మెదలసాగింది.

మామయ్యా, రుక్మిణి ఇద్దరూ ఆ సమాజం కోసం చాలా కృషి చేస్తున్నారు. అది కేవలం విధి నిర్వహణలా, కాక ఒక ఉత్కృష్టమైన కార్యంలా భావిస్తున్నారు. రాత్రి భోజనాలయ్యాక మామయ్యా, నేనూ వరండాలో మంచాలు వేసుకుని కూర్చున్నాం. కుర్రాళ్లు వాళ్ల గదిలో చదువుకుంటున్నారు. రుక్మిణి వంటగది సర్దిస్తోంది.

"అయితే వీళ్లందరికీ ఉచిత విద్యా, భోజన వసతులు కల్పించి, వాళ్లచేత పనులు కూడా చేయిస్తారా?" అని అడిగాను.

"అవునురా, ఊళ్లో దిక్కూ, మొక్కూ లేని శవాలని మొయ్యడం, బీదలకు అన్నదానంచేస్తే వడ్డించడం మొదలైన పనులు కూడా చేయిస్తారు. అర్ధరాత్రనకా, అపరాత్రనకా ఎప్పు డవసరమైతే అప్పుడు లేచి వెళ్లి, ఏ రోగంతో మరణించిన శవాన్నైనా మోస్తారు. వాళ్లకు సంఘసేవలో పూర్తిగా తర్ఫీ దివ్వడమే నా ఉద్దేశం. అన్ని పనులూ చేస్తారు. వాళ్ల పనులు వాళ్లు చేసుకుంటారు. సమాజం పనులన్నీ చేస్తారు."

తల్లీ, తండ్రీలేని ఆ అనాథ బాలుల స్థితి తల్చుకుంటే నా హృదయంలో ఏదో బాధ కలిగింది. లోకంలో అటువంటి నిస్సహాయులున్నందుకు వారి కోసం నువ్వేం చేస్తున్నావు? వారు హృదయ విదారకమైన స్థితిలో జీవిస్తూంటే నువ్వు దర్జాగా సుఖజీవితంగడిపే హక్కు నీ కెవరిచ్చారు? అని ఎవరో నన్ను అడిగినట్లయింది. మామయ్య నిజంగా చాలా మంచిపని చేస్తున్నాడు. తన జీవితంలో చాలా కాలం ఎవరికీ ఉపయోగం లేకుండా జీవించినా, ఇప్పుడు మాత్రం పరుల సేవ చేస్తున్నాడు.


రుక్మిణివచ్చి దూరంగా కుర్చీమీద కూర్చుంది. మామయ్య తనకు నిద్ర వస్తోందని పడుకున్నాడు. నాకు నిద్రరాలేదు. బయట వెన్నెల బాగా వ్యాపించి వుంది.

"రుక్మిణీ!"


"ఏం బావా!"

"ఇక్కడ మీకు సుఖంగావుందా? లేకపోతే మిమ్మల్ని హైదరాబాద్ రమ్మని పిలుద్దామను కుంటున్నాను."

ప్రతివారం ఆంధ్ర దేశమంతటా లక్షలమంది ఆంధ్ర సచిత్ర వారపత్రికను చదివి ఆనందిస్తూ ఉంటారు. మీ స్థానిక ఏజెంటు ద్వారా చందాదారులయితే మీ కాపీ మీకు వారం వారం నిశ్చయంగా చేరగలదు.




వర్ జక్ గూడు ఔషధములకు ఒక టవునుకు ఒక స్టాకిస్టును ఆహ్వానించెదము.





మద్రాసు ఏజెంట్లు : మెసర్సు బలభాయి & కంపెని. మద్రాసు.
ఎగుమతి వివరాలకన్నిటికి మెసర్సు ఎం. ఎం. ఖంభట్ వాలా అహమ్మదాబాద్ వారిని సంప్రతించండి. శ్రీకాకుళం స్టాకిస్టు: శ్రీకృష్ణ మెడికల్ &జనరల్ స్టోర్సు, శ్రీకాకుళం. భీమవరం స్టాకిస్టు: మెసర్సు: గుండు అక్కిరాజు&సన్సు, భీమవరం.

పండిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

స్థాపితం 1920
రెడ్డి అండ్ కో
గోపాలపురం
తూ.. గో.. జిల్లా
కుష్టు బొల్లి మేహపాడ
వగైరా చర్మ
సుఖ వ్యాధులకు
ప్రత్యేక చికిత్స.
శాస్త్రీయ-

విషపు కోతగాయములు

జామ్-బక్ తో
త్వరితంగా మానును
కోతలు, పగుళ్లు, కీటక కాటులను. త్వరితంగా నివారించును . . . కాళ్ల వాపులు, వ్రణములు, కాలిన పుండ్లు, విషగాయములను రూఢిగా మాన్పును . . . తల గజ్జిని నిర్మూలించును. ఏబాధ కైననూ జామ్-బక్ వాడ వచ్చును. ఇది చర్మవాపులకు నానావిధ మూలికా ఔషధము. దీనిలో జంతు క్రొవ్వులు, నూనెలు లేవని గ్యారంటీ చేయబడినది.
Zam-Buk
జామ్-బక్
మూలికా బామ్

ఇది మందుల వ్యాపారు లందరివద్దను దొరుకును.
సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి.
హోల్ ఏజంట్లు . దాదా & కంపెనీ,
86, నైనప్పనాయక వీధి, మద్రాసు-3.

# ప్రేమసమాజం

"ఇక్కడ మాకేమీ లోటులేదు బావా! నువ్వక్కడ సుఖంగావుంటే అంతేచాలు" అంది. ఆ మాటల్లో నామీద ఎంతో అభిమానం కన్పించింది. పైగా, నాలో, 'నిజంగా నా కక్కడ బాగులేదు. మీరుకూడా తప్పక రావాలి' అని అనేద్దామనే కోరికకల్గి, అణగారిపోయింది. మామయ్య సంగతెలావున్నా, రుక్మిణికి ఇది సరియైన స్థానంకాదు.

"ఇక్కడ నీకు ఈ అనాథ బాలురమధ్య ఏం తోస్తుంది? అక్కడ హైదరాబాదులో ఎంతో సరదాగా ఉంటుంది. కొన్నాళ్లు రాకూడదూ? నిన్నైనా పంపమని మామయ్య నడుగుతాను" అన్నాను. రుక్మిణి హైద్రాబాదువస్తే, నాలో ఏదో మార్పు తేగలదని నాకు తోచింది. ఆమెలో నేను ఈ కొద్ది గంటలలోనూ ఎంతో సేవా పరాయణతా, నిర్మల హృదయం, స్వచ్ఛమైన మనసూ చూశాను. అలాటి వ్యక్తులంటే నాకు చాలా ఇష్టం.

రుక్మిణి నవ్వింది. "అలాగే బావా! నీ పెళ్ళయ్యాక, అక్కయ్యని చూడడానికి వస్తాలే" అంది. నా మనస్సు అదోకలాగయింది. నాకు ఆ విషయం తోచలేదు. ఇద్దరం అవివాహితులం!

"మరి అప్పటికి నీ పెళ్లయిపోయి, అత్తారింటికి వెళ్ళిపోతేనో?" అన్నాను. ఇద్దరం నవ్వాం. మామయ్య గాఢంగా నిద్రపోతున్నాడు. పిల్లలంతా పడుకున్నారు. రుక్మిణితో హైద్రాబాదు విశేషాలేవో చెప్తూ, చాలాసేపు మేలుకున్నాను. ఇద్దరికీ మాటల సందడిలో కాలం తెలియలేదు.

"మీరింకా పడుకోలేదర్రా? చాలాసేపయింది పడుకోండి" అన్న మామయ్య మాటలువిని అటువేపు చూశాం. అప్పుడే ఒక కునుకుతీసి, మా మాటలకి మేల్కొన్నాడు మామయ్య.

"నువ్వు నిద్రపో బావా!" అని చెప్పి రుక్మిణి గదిలోకి వెళ్లిపోయింది. మామయ్య మళ్లీ నిద్రపోతున్నాడు. నేను ఒంటరిగా పక్కమీద పడుకొని, ఆలోచించసాగాను — రుక్మిణిగురించి! రుక్మిణి మాట్లాడే ప్రతి మాటలోనూ అభిమానం వ్యక్తమవుతోంది. ఆమె సాన్నిహిత్యం మనస్సుకు చల్లగా వుంది. రక్తసంబంధంవల్లనో, ఏమో సహజంగా ఆమెకు నామీద అసక్తివున్నట్లుంది. అందుకనే కాబోలు బహుశా పెద్దలు దగ్గర సంబంధాలను ప్రోత్సహిస్తారు! దగ్గరవాళ్లకి పుట్టుకతోనే అభిమానం ఏర్పడుతుంది. రుక్మిణి నాకు కలకాలం దగ్గరగావుంటే ఎంత బాగుంటుంది!

రెండురోజులు ప్రేమ సమాజంలో గడిపేసరికి నాకు కూడా ఆ సంస్థను వదిలివెళ్లడం కష్టమనిపించింది. ఆ పిల్లలందరకీ క్రమశిక్షణా, సేవా తత్పరతా బోధించి, వాళ్లనొక ఉత్తమ వ్యక్తులుగా తయారు చేస్తున్న మామయ్యను నేనెంతో అభినందించాను.

"మునుపు, నీలో ఇంత సేవాసక్తవుందని నేననుకోలేదు మామయ్యా" అన్నాను రెండో రోజు సాయంకాలం. ఆ రాత్రే నా ప్రయాణం. మామయ్య గంభీరంగా ప్రారంభించాడు. "నా జీవితంలో చాలాభాగం వ్యర్థంగా గడిచిన విషయం నీకు తెలుసు. కాని, ఒకనాడు హఠాత్తుగా నాలో మార్పు వచ్చింది. అది, నేను హాస్పిటలులోవుండగా జరిగింది. నే నొకసారి మా మేడమెట్లమీదనుంచి పడిపోయాను. చాలా దెబ్బలు తగిలి రెండు నెలలు హాస్పిటలులో గడిపాను. ఆ సమయంలో ప్రతి రోజూ, ప్రతిగంటా ఆ నర్సులు చిరునవ్వుతో రోగులకు చేసే సపర్య చూశాను. శరీరమంతా తూట్లు పడిపోయి, ఘోర వ్యాధులతో బాధపడే పేషెంట్ల వద్దకువచ్చి, అతి జాగ్రత్తగా డ్రెస్సింగుచేసి, 'మీకేం ఫరవాలేదు. నయమౌతుంది' అని చల్లని కబుర్లుచెప్పి, సేవచేసే ఆ దేవదూతల సేవా పరాయణత చూడగానే, నాలో మానవత్వం మేల్కొంది. నా ప్రక్కబెడ్డుమీదే ఒక పేషెంటు నర్సుని తెగ వేధించుకు తినేవాడు. అతని శరీరమంతా వ్యాధులే. కాని, ఆ ఆంగ్లో ఇండియన్ నర్సు అతనిని ఏమాత్రం అసహ్యించుకోక, జాగ్రత్తగా మందురాసి, డ్రెస్ చేసి, 'డోన్ట్ ఫియర్, సన్నీ, యు విల్ బి ఆల్‌రైట్' (భయపడకు నాయనా! నువ్వు బాగవుతావు) అని చెప్పేది. ఆమెకు నమస్కరించబుద్ధి వేసేది. అప్పటి నుంచి నే నొక నిశ్చయానికి వచ్చాను. వీలైనంత సేవ చెయ్యాలి! జీవితంలో సేవనిమించినదేదీలేదు. ఆ సేవలోవున్న తృప్తినీ, ఆనందాన్నీ అనుభవిస్తేనేగాని బోధపడదు" అన్నాడు.

నిజమే. మానవసేవలోవున్న ఆనందం గ్రహించే మామయ్య, తన గత జీవితం వదిలి, ఒక మహోన్నతపథంలో ప్రవేశించాడు. ఆరాత్రి మామయ్య దగ్గరా, రుక్మిణిదగ్గరా సెలవు తీసుకొని, అతి కష్టం మీద బయల్దేరాను స్టేషనుకి. దారి పొడుగునా రుక్మిణి, నాకు కన్నీటితో ఇచ్చిన వీడ్కోలే తల్చుకుంటూ, మామయ్యని గట్టిగా రుక్మిణిని నాకిచ్చి పెళ్ళి చెయ్యమని అడగలేని నాచేతకానితనాన్ని తిట్టుకుంటూ, స్టేషనుకి వెళ్లేసరికి రైలు అంతకుముందే వెళ్ళిపోయింది.

ఒక పది నిముషా లాలోచించాను. జట్కావాడిని పిలిపిల్చి, సామాను మళ్లీ బండిలో పెట్టించి, మళ్ళీ ప్రేమసమాజానికే పోనిమ్మన్నాను. రాత్రి పదకొండు గంటలకు ప్రేమసమాజం జేరుకున్నాను. మామయ్య వరండాలో నిద్రపోతున్నాడు. అంతా పడుకున్నారు. గదిలో లైట్లు వెలుగుతోంది.

రుక్మిణి ఒక్కతే బల్లమీద తలపెట్టుకొని ఏడుస్తోంది. "రుక్మిణీ!" అన్నాను. "బావా!" అంటూ లేచినుల్చుంది ఆశ్చర్యంతో. కన్నీటి చారికలు కనిపిస్తున్నాయి. "అవును రుక్మిణీ! నిన్ను వదలివెళ్ళలేను. నేనూ ఒక అనాథనే. నాకు నీ ప్రేమనిచ్చి, నీ ప్రక్కన కొద్దిగా చోటియ్య" అన్నాను, రుక్మిణిని నా చేతుల్లోకి తీసుకుంటూ. ★